# Valedictory Ceremony of Foundation Course

బీబీనగర్ : మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు గురువారం ఓరియంటేషన్, ఫౌండేషన్ క్లాస్‌లు నిర్వహించారు. కలెక్టర్ అనితారామచంద్రన్ హాజరై మాట్లాడారు. కోవిడ్ దృష్ట్యా ఆన్‌లైన్ క్లాస్‌లు మాత్రమే నిర్వహించాలన్నారు. ఎయిమ్స్‌లో కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు. ఈనెల 16 నుంచి ఫౌండేషన్ క్లాసులు జరుగుతున్నాయని, వాటిపై విద్యార్థులకు మోటివేషన్ కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు.

## న్యూ ఇయర్ వేడుకలు

ఎయిమ్స్ కళాశాలలో గురువారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ అనితా రామచంద్రన్ కేక్‌ను కట్ చేశారు. వైద్య విద్యార్థులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వైద్యులుగా ఎదిగిన తరువాత మానవతా విలువలతో కూడిన వైద్యం, విద్యను అందించాలని కోరారు. ఓర్పు, సహనం అలవర్చుకొని సేవలు అందించాలన్నారు. అంతకుముందు విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వికాస్ భాటియా, డీఎస్ అగర్వాల్, వైద్యులు అపర్ణశర్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.




కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ అనితారామచంద్రన్

సాక్షి SAKSHI TELUGU DAILY
Fri, 01 January 2021
https://epaper.sakshi.com/c/57430597

**News source:** Sakshi 01-01-2021

# వైద్య విదార్థులు సమాజానికి ఆదర్శంగా నిలువాలి



ఏయిమ్స్ అసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనితరామచంద్రన్,ప్రశంస పత్రాలను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ అనితరామచంద్రన్,ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

**విలువలతో కూడిన వైద్య విద్యను అభ్యసించి**
**సమాజంలో ఆదర్శంగా నిలువాలి**
**మానవతా విలువలను,ఓర్పు,సహనం పెంపొందించుకోవాలి**
**డాక్టర్లులుగా పేద ప్రజలకు సేవ చేయాలన్నారు**
**విద్యార్థులు కలలు కన్న కలలను సాకారం చేసుకోవాలి**
**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనితరామచంద్రన్**

మనతెలంగాణ/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**బీబీనగర్ :** వైద్య విద్యార్థులు జాలి,దయ,మానవత విలువలతో కూడిన వైద్య విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శంగా నిలువాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనితరామచంద్రన్ అన్నారు.గురువారం మండల పరిధిలోని రంగాపురం ఏయిమ్స్‌లో ఎంబీబీఎస్ 2020 బ్యాచ్ వైద్య విద్యార్థులకు నిర్వహించిన ఓరియెంటేషన్ పౌండెషన్ కోర్సు కార్యక్రమానికి ముఖ్యతిథిగా ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటీయాతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు మాట్లాడుతు కొవిడ్ 19 నేపథ్యంలో డిసెంబర్ 16 నుండి వైద్య విద్యార్థులకు వివిధ విభాగాల ఫ్యాకల్టీలకు చెందిన అధిపతులచే ఆన్‌లైన్‌లో తరగతులను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.విద్యార్థులు మానవతా విలువలను,ఓర్పు,సహనం పెంపొందించుకునేలా వైద్య విద్యను అలవరుచుకోవడంతో పాటు సమాజంలో ప్రజలు డాక్టర్లపై పెట్టుకున్న ఆశయాలను నేరవేర్చాలని కలెక్టర్ అనితారామచంద్రన్ విద్యార్థులకు సూచించారు.ఎయిమ్స్ వైద్య కళాశాలలో విద్యను అభ్యసించి డాక్టర్లుగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం గొప్ప విషయమని ఆమె అన్నారు.చేసే పనిని దైవంగా భావించి సంస్థకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు ఉద్భోదించారు.విద్యతోపాటు ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకుంటు విద్యార్థుకు కలలు కన్న కలలను సాకారం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో నృత్య ప్రదర్శన,కవిత ప్రదర్శించగా జిల్లా కలెక్టర్‌తో పాటు,ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా విద్యార్థులను అభినందించారు.ఎయిమ్స్‌లో నిర్వహించిన వ్యాస రచన,వ్యక్తు త్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు,ప్రశంస పత్రాలను అందజేశారు.డాక్టర్లు అగర్వల్,అపర్ణ శర్మ,శ్యామల,సిబ్బందిపాల్గొన్నారు.

Fri, 01 January 2021
https://epaper.manatelangana.news/c/57428235

**News source:** Manatelangana 01-01-2021

# విలువలతో కూడిన వైద్య విద్యనభ్యసించాలి

- **జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్**

**నవతెలంగాణ-బీబీనగర్**

వైద్య విద్యార్థులు విలువలతో కూడిన వైద్య విద్యనభ్యసించి సమాజంలో ఆదర్శ వ్యక్తులుగా రాణించాలని జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. గురువారం బీబీనగర్ ఎయిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ 2020 బ్యాచ్ వైద్య విద్యార్థులకు నిర్వహించిన ఓరియెంటేషన్- ఫౌండేషన్ కోర్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎయిమ్స్‌లో చేరి వైద్య విద్యనభ్యసించి, డాక్టర్‌గా సేవచేసే అవకాశం రావడం గొప్ప విషయమన్నారు. సమాజం డాక్టర్లపై పెట్టుకున్న ఆశయాలను మానవతా విలువలను ఓర్పు, సహనం పెంపొందించుకునేలా విద్యను అలవర్చుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులను పలు వ్యక్తిగత అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ డిసెంబర్ 16 నుండి వైద్య విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు వివిధ విభాగాల్లో అధ్యాపకులతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వైద్య



బీబీనగర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

నిర్మాణం చేపట్టిందన్నారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న టాయిలెట్స్ కొన్ని పూర్తయ్యాయని, మిగతా వాటిని త్వరలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటులో ఎదురైన భూ సమస్యను త్వరలో పరిష్కరిస్తామన్నారు. డబుల్ రోడ్డు పనులు వేగవంతం చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బాల శంకర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ బాత్క లింగస్వామి,కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, ఆర్‌ఐ శోభ, వెంకట్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ రమేష్ .తదితరులు పాలొనారు.

నవతెలంగాణ
Fri, 01 January 2021
https://epaper.navatelangana.com/c/57430031

**News source:** Navatelangana 01-01-2021

## వైద్య విద్యా రంగంలో

# ఆదర్శంగా నిలవాలి

### జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్



ప్రశంసా పత్రాలు అందిస్తున్న కలెక్టర్

**బీబీనగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

వైద్య విద్యార్థులు జాలి, దయ, మానవతా విలువలతో కూడిన వైద్య విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శ వ్యక్తులుగా రాణించాలని జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్ అన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో ఎంబిబిఎస్-2020 బ్యాచ్ వైద్య విద్యార్థులకు నిర్వహించిన ఓరియెంటేషన్ ఫౌండేషన్ కోర్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్ ముఖ్య అతిథిగా హాజరై ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియాతో కలిసి పాల్గొన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి వైద్య విద్యార్థులకు కోవిడ్-19 నేపథ్యంలో ఆన్‌లైన్ తరగతులను వివిధ ఫ్యాకల్టీ అధిపతులతో నిర్వహించారు. గురువారం జరిగిన ఓరియంటేషన్‌లో పాల్గొన్న కలెక్టర్ అనితా రామచంద్రన్ మాట్లాడుతూ మానవతా విలువలను, ఓర్పు, సహనం పెంపొందించుకునేలా వైద్య విద్య అలవర్చుకోవాలని, సొసైటీ డాక్టర్లపై పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఎయిమ్స్‌లో చేరి వైద్య విద్య అభ్యసించి డాక్టర్లుగా సేవ చేసే అవకాశం రావడం గొప్ప విషయమన్నారు. కలెక్టర్ ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులను వ్యక్తిగతంగా పలు అంశాలపై పలకరిస్తూ నైతిక విలువలు, మానవతా విలువలు, రోగుల పట్ల ప్రవర్తించే తీరుతెన్నులను వివరించారు. ఎయిమ్స్ డైరెక్టర్ డా॥వికాస్ బాటియా మాట్లాడుతూ చేసే పనిని దైవంగా భావించి సంస్థకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు ఆరోగ్యాన్ని సమతుల్యంగా కాపాడుకుంటూ విద్యార్థులు కన్న కలలను సాకారం చేసుకోవాలన్నారు. ఈ నెల 16 నుంచి 25 మంది వివిధ విభాగాలకు చెందిన అధిపతులు వైద్య విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ఓరియంటేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆన్‌లైన్‌లోనే తమ నృత్య ప్రదర్శనలు, కవితలు ప్రదర్శించగా, కలెక్టర్‌తో పాటు సంస్థ డైరెక్టర్ వికాస్ బాటియా అభినందించారు. అంతకు ముందు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రం, బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ డా॥అగర్వాల్, డా॥అపర్ణ శర్మ, డా॥శ్యామల, డా॥శామల ఫ్యాకల్టీ సభ్యులు తదితరులున్నారు.

**News source:** Prabhatha Vartha 01-01-2021